క్లుప్తంగా

వైఎస్సార్ బీమా రూ.5 లక్షలు జమ

ఐ.పోలవరం: మండలంలోని టి.కొత్తపల్లిలో గత నెల 15న కొర్లపాటి లక్ష్మి పాము కాటుతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబీకులైన కొర్లపాటి పద్మనాభం ఖాతాలో వైఎస్సార్ బీమా రూపేణా రూ.5 లక్షలు నగదు జమైందని పంచాయతీ కార్యదర్శి పి.రాధాకృష్ణ శనివారం తెలిపారు. బీమా సొమ్ము జమవ్వడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

అగ్నిప్రమాద బాధితులను ఆదుకుంటాం



అగ్నిప్రమాద బాధితులను పరామర్శిస్తున్న మంత్రి విశ్వరూప్

అమలాపురం రూరల్: మండలంలోని రోళ్లపాలెంలో అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన బాధితులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. ఇటీవల రోళ్లపాలెంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పోర్షన్ల ఇల్లు కాలిపోవడంతో నిరాశ్రయులైన రాయుడు సత్యనారాయణ కుటుంబీకులను మంత్రి విశ్వరూప్ శనివారం పరామర్శించి ధైర్యం చెప్పారు.

చంద్రప్రియాంక రాజీనామాకు ఆమోదం

యానాం: పుదుచ్చేరి రవాణా శాఖ మంత్రి పదవికి చంద్రప్రియాంక చేసిన రాజీనామాను ఆమోదిస్తూ శనివారం కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు భారత ప్రభుత్వ కార్యదర్శి ప్రశాంత్ లోఖండే సంబంధిత ఆదేశాలను పుదుచ్చేరి ప్రభుత్వానికి పంపారు.

'మాతా శేరావాలి' వెండి నాణెం సేకరణ



కృష్ణ కామేశ్వర్ సేకరించిన శేరావాలి మాత వెండి నాణెం

అమలాపురం టౌన్: శరన్నవరాత్ర మహోత్సవాల సందర్భంగా కోల్‌కత్తా టంకశాల 40 గ్రాముల వెండితో ముద్రించిన 'మాతా శేరావాలి' నాణేన్ని అమలాపురానికి చెందిన నాణేల సేకరణకర్త పుత్సా కృష్ణ కామేశ్వర్ సేకరించారు. నాణెంపై ఓ వైపు రంగులతో శేరావాలి మాతను ముద్రిస్తే మరోవైపు కోల్‌కత్తా టంకశాల గుర్తును ముద్రించారు. దీనికి ముఖ విలువ లేని కారణంగా కేవలం జ్ఞాపికగా మాత్రమే గుర్తించారని సేకరణ కర్త కృష్ణ కామేశ్వర్ తెలిపారు.

గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్‌పై సమీక్ష

అల్లవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం విద్యాశాఖ, వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోపై ఎంపీడీఓ కృష్ణ మోహన్ సమీక్ష నిర్వహించారు. వలంటీర్‌లకు కేటాయించిన 50 కుటుంబాల పరిధిలోని గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్‌లో లోపాలను గుర్తించి స్కూల్ ఇన్ఫో డేటాతో సరిపోల్చి, నికరమైన డేటాను యాప్‌లో నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు కిరణ్‌బాబు, ఏడుకొండలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌కు సత్కారం



బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కామేశ్వరరావును సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అమలాపురం రూరల్: బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన పేరి కామేశ్వరరావును మండల వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి సూదా గణపతి, అమలాపురం వేంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కర్రి వీర్రాఘవులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛంతో సత్కరించారు.

యువమోర్చా జిల్లా అధ్యక్షుడిగా ఈశ్వర్ గౌడ్



అమలాపురం రూరల్: జిల్లా యువ మోర్చా అధ్యక్షుడిగా ఈశ్వర్ గౌడ్‌ను నియమిస్తూ బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు యాళ్ళ దొరబాబు నియామక పత్రాన్ని అందచేశారు. తనకు పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట వంశి, జిల్లా అధ్యక్షుడు యాళ్ళ దొరబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయ్యాజీ వేమా, అనకాపల్లి ఇన్‌చార్జ్ కర్రి చిట్టిబాబులకు ఈశ్వర్‌గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.



మహాలక్ష్మీదేవిగా అలంకృతమైన అమలాపురం శ్రీదేవి అమ్మవారు



చల్లపల్లిలో ప్రత్యేక అలంకరణలో మరిడి మహాలక్ష్మి అమ్మవారు



యానాంలో లక్ష్మీదేవి అలంకరణలో శారదాదేవి అమ్మవారు



దేవగుప్తం సెంటర్లో లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు



గోదశివారిపాలెంలో మహాలక్ష్మీదేవిగా అమ్మవారు

మహాలక్ష్మీదేవి.. నమోస్తుతే..

- సందడిగా దసరా ఉత్సవాలు
- కిటకిటలాడుతున్న అమ్మవారి ఆలయాలు

మలాపురం టౌన్: శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా అమలాపురం శ్రీదేవి ఆలయంలో అమ్మవారు ఏడో రోజు శనివారం శ్రీమహాలక్ష్మీదేవిగా అలంకృతమై భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీకల్యాణ కనక దుర్గ ఆలయంలో అమ్మవారు సరస్వతీదేవిగా దర్శనమిచ్చారు. స్థానిక సుబ్బారాయుడు చెరువు వద్ద గల శ్రీబాలా త్రిపుర సమేత చంద్ర మౌళీశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి వందలాది మహిళలు శనివారం ఉదయం కోటి కుంకుమార్చన పూజలు చేశారు. కూచిమంచి చారిటబుల్ ట్రస్ట్, ఆలయ ధర్మకర్తల మండలి సంయుక్త ఆధ్వర్యంలో కోటి కుంకుమార్చన క్రతువు జరిగింది. దాదాపు 300 మంది మహిళలు కుంకుమార్చన చేశారు.

ఉప్పలగుప్తం: దసరా ఉత్సవాలు పురస్కరించుకుని మండల పరిధిలోని చల్లపల్లి గ్రామంలో మరిడిమహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారికి విశేష కుంకుమార్చనలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ముమ్మిడివరం: మండలంలోని గోదశివారిపాలెంలో విజయదుర్గమ్మవారు మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని రూ.24 లక్షల కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. చినకొత్తలంక విజయదుర్గమ్మ వారిని బాలాత్రిపుర సుందరిగా ప్రత్యేకంగా అలంకరించారు.

యానాం: స్థానిక శ్రీశారదాదేవి ఆలయంలో అమ్మవారు శనివారం లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణ పరిధిలో కొలువైన శ్రీలలితాదేవి అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. దొమ్మేటిపేట కనకదుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించిన కోలాటం భక్తులను అలరించింది. యానాంలో కొలువైన భూసమేత వేంకటేశ్వర స్వామివారి 21వ బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి క్షత్రియపరిషత్ ఉత్సవదారులుగా స్వామివారికి సువర్ణపుష్పార్చన, ముత్యాలహారతి, సహస్ర నామార్చన నిర్వహించారు.



అమలాపురంలో బాలా త్రిపుర సుందరీదేవికి కోటి కుంకుమార్చన పూజలు చేస్తున్న మహిళలు



నీలపల్లిలో నవకన్య పూజలో భాగంగా ఏడేళ్ల చిన్నారికి పూజలు చేస్తున్న అర్చకులు

తాళ్లరేవు: కోరంగి పంచాయతీ సీతారామపురంలో కొలువై ఉన్న మహాకాళీమాత ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. నీలపల్లిలో నవకన్య పూజను ఘనంగా నిర్వహించారు. నవకన్య పూజలో భాగంగా ఏడేళ్ల చిన్నారికి దుర్గామాతగా పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అల్లవరం: మండలంలోని దేవగుప్తం సెంటర్లో కొలువైయున్న విజయదుర్గ అమ్మవారి ఆలయం వద్ద శనివారం చండీ యాగం నిర్వహించారు. అమ్మవారు లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అల్లవరం మొల్లేటి గరువు, గోడితిప్ప, మొగళ్లమూరు గ్రామాల్లో దేవీ నవరాత్రుల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

బాధిత కుటుంబానికి సహాయం



బాధిత కుటుంబానికి చెక్కును అందజేసిన ఆర్ఏఓ మునిస్వామి

యానాం: పట్టణ పరిధిలో మంగళవారం అర్ధ రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కాకి నాగేశ్వరరావు కుటుంబానికి పుదుచ్చేరి ప్రభుత్వం మంజూరుచేసిన రూ.23,800 ఆర్థిక సహాయ చెక్కును ఆర్ఏఓ మునిస్వామి శనివారం అందజేశారు. బాధిత కుటుంబీకులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యం



గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజా సమస్యలను వింటున్న పినిపే శ్రీకాంత్

- మంత్రి విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్
- తూర్పులంకలో గడప గడపకూ మన ప్రభుత్వం

అల్లవరం: సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్ అన్నారు. తూర్పులంక పంచాయతీ పరిధిలో శనివారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామాల్లో తాగునీరు, రోడ్ల నిర్మాణానికి పెద్ద పీట వేస్తున్నామని చెప్పారు. గడప గడపకూ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ కొనుకు బాపూజీ, సర్పంచ్ కడలి గంగాచలం, ఎంపీడీఓ కృష్ణమోహన్, గృహ సారథుల మండల కన్వీనర్ తిక్కా ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గెద్దాడ సింహాద్రి, కట్టా శేషు, ఇళ్ల కిరణ్, బొంత సత్యానారాయణ, మామిడిశెట్టి నాగేశ్వరరావు, యలమంచిలి శ్రీనివాస్, కంపాని రాజేష్, బళ్ల అశోక్, కరుణాకర్, తహసీల్దార్ సాంబశివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు మహిళలకు వరం

రావులపాలెం: స్థానిక ఎంపీపీ కార్యాలయంలో శనివారం ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ నిర్వహించారు. సభలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఉజ్వల పథకంలో భాగంగా జిల్లాలోనే అత్యధికంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో లబ్ధిదారులకు 1,250 గ్యాస్ కనెక్షన్లు అందజేశామన్నారు. ఆంధ్ర, తెలంగాణలో మొట్ట మొదటిసారిగా రావులపాలెం మండలం కేతరాజుపల్లి గ్రామాన్ని పొగ రహిత గ్రామంగా నిలిపేందుకు రాహుల్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ విశేష కృషి చేశారన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ ఉత్తమ గ్యాస్ ఏజెన్సీ అవార్డును అందజేసిందన్నారు. అనంతరం 390 మందికి గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి, రాహుల్ ఇండేన్ గ్యాస్ చైర్మన్ కొవ్వూరి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కప్పల శ్రీధర్, ఎంపీడీఓ జి.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



రావులపాలెంలో గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

తాటమ్మకు బంగారు, వెండి ఆభరణాల సమర్పణ

పి.గన్నవరం: గ్రామదేవత తాటమ్మ వారికి పి.గన్నవరం కాపు సంక్షేమ సంఘం, వారి ఆడపడుచుల విరాళం రూ.7 లక్షలతో కొనుగోలు చేసిన వెండి గరగ, ఆభరణాలను శనివారం సమర్పించారు. అమ్మవారికి రుద్రాభిషేకం, సహస్ర కుంకుమార్చనలు, చండీ హోమం, రుద్ర హోమం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి వెండి గరగ, గరగకు వడ్డాణం, మూలవిరాట్‌కు కవచం, త్రిశూల బహూకరణ కార్యక్రమాలు కనులపండువగా జరిగాయి. తొలుత గరుడేశ్వర స్వామి ఆలయం నుంచి ఊరేగింపు జరిగింది. ఈసందర్భంగా కాపు సంక్షేమ సంఘం, వారి ఆడపడుచుల ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న సమారాధన చేశారు. పరిసర గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. పూజల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమాలకు కాపు సంక్షేమ సంఘ నాయకులు, పెద్దలు ఆధ్వర్యం వహించారు.



పి.గన్నవరంలో తాటమ్మకు సమర్పిస్తున్న బంగారు, వెండి ఆభరణాలు

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

అల్లవరం: ప్రజారోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. సర్పంచ్ సాధనాల వెంకటరావు అధ్యక్షతన దేవగుప్తం ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ హాజరై ఆరోగ్య సురక్ష శిబిరం ద్వారా అందుతున్న సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొనుకు బాపూజీ, గృహ సారథుల కన్వీనర్ తిక్కా ప్రసాద్, సర్పంచ్ దాకారపు చిరంజీవిరావు, ఎంపీడీఓ కృష్ణమోహన్, చింతా రామకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ ఈతకోట సతీష్, పినమాల విక్రమ్, సాధనాల శ్రీను పాల్గొన్నారు.

ముమ్మిడివరం: జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు శ్రీరామ రక్ష వంటిదని నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్ అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ 10, 17, 18 వార్డు సచివాలయ పరిధిలో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించారు. శిబిరంలో 370 మందికి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెన్మత్స చిట్టిరాజు, బొంతు సత్యశ్రీనివాస్, గణేశుల బ్రహ్మానందం, కాంబ్రేగుల త్రిమూర్తులు, రామాణయం రాంబాబు, సామంతకుర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు: నిరుపేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సంజీవని వంటిదని ముమ్మిడివరం ఏఎంసీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ అన్నారు. శనివారం జార్జిపేట పంచాయతీలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శివన్నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిబిరంలో 270 మందికి వైద్య సేవలందించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు, గర్భిణులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుత్తుల సత్యవేణి, దున్నా శ్రీకాంత్, రెడ్డి నాగేశ్వరరావు, పెట్ల సూర్యానారాయణ రాజు, మండపల్లి రాంబాబు, దడాల జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు అండగా నిలుస్తుందని జెడ్పీటీసీ సభ్యుడు గెద్దం సంపదరావు అన్నారు. మండలంలోని చల్లపల్లి పంచాయితీ సచివాలయం-2 పరిధిలో సర్పంచ్ ఇసుకపట్ల జయమణి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. శిబిరంలో 407 మంది రోగులకు వైద్యసేవలందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు వరసాల వెంకటలక్ష్మి, ఇసుకపట్ల రఘుబాబు, అంగాని వీరబాబు, బీర బీలరాజు, వైద్యులు ఢిల్లీ ప్రసాద్, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: మండలంలోని కామనగరువు సచివాలయం-1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ నక్కా అరుణకుమారి, ఈఓపీఆర్డీ గుబ్బల మల్లికార్జునరావులు శనివారం ప్రారంభించారు. శిబిరంలో రోగులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి అడబాల రాజేశ్వరరావు, వైద్యులు ములపర్తి శాంతిలక్ష్మి, వాసునాయక్, స్వర్ణకమల, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజులపూడి మురళీకృష్ణ, నక్కాచంద్రశేఖర్, రాజులపూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్



ముమ్మిడివరంలో జగనన్న ఆరోగ్య శిబిరాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ ప్రవీణ్ తదితరులు



జార్జిపేటలో గర్భిణులకు పోషకాహార కిట్లను అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ



వైద్య శిబిరంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న జెడ్పీటీసీ సంపదరావు

ఆయుధ పూజ నిర్వహించిన మల్లాడి



ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుధ పూజలో పాల్గొన్న మల్లాడి కృష్ణారావు

యానాం: స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్యులు, నర్సులు, అంబులెన్స్ డ్రైవర్లతో కలిసి పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు దసరా మహోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆయుధ పూజ నిర్వహించారు. అనంతరం మల్లాడిని ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ పల్నేష్‌కుమార్, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల బ్రోచర్ల విడుదల



దసరా ఉత్సవాల బ్రోచర్లను విడుదల చేస్తున్న డీఎస్పీలు అంబికా ప్రసాద్, మురళీమోహన్

అమలాపురం టౌన్: స్థానిక మహిపాల వీధి దసరా ఉత్సవాల బ్రోచర్లను అమలాపురం డీఎస్పీ ఎం.అంబికా ప్రసాద్, దిశ డీఎస్పీ ఎస్.మురళీమోహన్‌లు శనివారం విడుదల చేశారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీఎస్పీలు మహిపాల వీధి చెడీ తాలింఖానా దసరా కమిటీ ప్రతినిధులతో కొద్దిసేపు మాట్లాడి ఈ నెల 25న జరిగే ఊరేగింపులను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. మహిపాల వీధి కమిటీ ప్రతినిధులు అబ్బిరెడ్డి సురేష్, బండారు రామమోహనరావు, అబ్బిరెడ్డి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నారీశక్తి సమ్మేళనం బ్రోచర్ ఆవిష్కరణ



మురమళ్లలో నారీ శక్తి సమ్మేళనం బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మహిళలు

ఐ.పోలవరం: ఈ నెల 29న రాజమండ్రి జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించనున్న నారీశక్తి సమ్మేళనం సదస్సును జయప్రదం చేయాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర మహిళా ప్రముఖ్ సునీతా దేవి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని మురమళ్ల, ఐ.పోలవరం, జి.మూలపొలం, టి.కొత్తపల్లి, గుత్తినదీవి గ్రామాల్లో మహిళలతో సమావేశమై అవగాహన కల్పించారు. అనంతరం నారీశక్తి సమ్మేళనం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముమ్మిడివరం ప్రఖండ ప్రముఖ్ జంధ్యాల విజయలక్ష్మి, నల్లా శ్రీదేవి, నూలు వల్లి, జి.వరలక్ష్మి, డీఎల్ గాయిత్రి, కొవ్వూరి మణి తదితరులు పాల్గొన్నారు.

కాపు ఉద్యమనేత చంద్రరావుకు ఘన నివాళి



సూర్యచంద్రరావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాపు నాయకులు

అమలాపురం టౌన్: కాపు ఉద్యమ నేత నల్లా సూర్యచంద్రరావు 69వ జయంతి వేడుకలు స్థానిక మహిపాలవీధిలో ఘనంగా నిర్వహించారు. పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సంసాని బులినాని, పట్టణ పార్టీ యువజన కమిటీ అధ్యక్షుడు దూడల ఫణి తదితరులు సూర్యచంద్రరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సూర్యచంద్రరావు కాపు ఉద్యమానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో చంద్రరావు సోదరుడు, రాష్ట్ర కాపు రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి, రాష్ట్ర కాపు నాడు వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బిరెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి స్పందనకు సెలవు

అమలాపురం రూరల్: విజయ దశమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక - స్పందన కార్యక్రమం నిర్వహించరు. కలెక్టరేట్ అధికారులు శనివారం ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు.

సవరణ ప్రకటన

ది.19-10-2023 వ తేదీ సాక్షి తెలుగు దినపత్రికలో [illegible] గ్రామ [illegible] ... నెం.1 నుండి 18వరకు గల [illegible] [illegible]